


సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం, 2 సెప్టెంబర్ 2025
8 పేజీలు


# జిల్లా వ్యాప్తంగా పించన్లు పంపిణీ

**- పింఛన్లు అందజేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,ఎమ్మెల్యే బడేటి చంటి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు నగరంలోని మినీ బైపాస్‌రోడ్డు, రామకృష్ణాపురంలో సోమవారం ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేబడేటిరాధాకృష్ణయ్య (చంటి)తో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించి నేరుగా పలువురు లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీచేశారు. పింఛన్లు దారులతో మాట్లాడివారి యోగక్షేమాలను,కుటుంబవివరాలుఅడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందజేయడం పట్ల లబ్దిదారులు తమసంతోషం వ్యక్తంచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4,484 మంది సచివాలయం ఉద్యోగులు మరో సుమారు 791 మంది ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి 5,275మందిసిబ్బంది పింఛన్లు పంపిణీ పాల్గొన్నారని తెలిపారు.ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల సమయానికి 2,40,097 ఫించన్లు పంపిణీ చేయడం జరిగిందని డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు తెలిపారు.సోమవారం సాయంత్రం 6గంటల నాటికి 92.25శాతం ఫించన్లు పంపిణీ పూర్తిచేయడం జరిగిందన్నారు.605 సచివాలయాల పరిధిలోని 5303మంది సిబ్బంది ప్రతిఇంటికివెళ్ళి అవ్వా, తాతలకు పింఛన్లు చెల్లించి

- తరువాయి 2లో..

# పెద్ద మొత్తంలో సామాజిక పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం

**లబ్ధిదారులు ఎంతో కొంత దాచుకోవాలి : జిల్లా కలెక్టర్**





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం సావిత్రు పేటలో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొనిలబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఎప్పటిలానే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత్రా పింఛన్లను 1న వేకువజామునే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంజరిగిందన్నారు.జిల్లాలో మొత్తం 2,26,513 మందికిరూ.97.58కోట్లు ప్రభుత్వం సామాజిక పింఛన్ల పంపిణీకి మంజూరు చేయడం జరిగిందన్నారు. గత కొద్దినెలలుగా జరుగు చున్న రీ వెరిఫికేషన్‌లో భాగంగా ఆరోగ్యపింఛన్లు, దివ్యాంగ పింఛన్లను తొలగిం చలేదని వెల్లడించారు.తనిఖీలోభాగంగా కొంత మందికినోటీసులను జారీచేయడం జరిగిందని,వారు30రోజులులోగాఅప్పీల్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లను అందజేయడం జరుగుచున్నదని,లబ్ధిదారులు ఎంతో కొంత భవిష్యత్తు అవసరాలకోసంమదుపు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్‌భానో,డిఆర్‌డిఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తహసిల్దార్ సునీల్ కుమార్, స్థానికకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న చించినాడ గోదావరి





**యలమంచిలి, మేజర్ న్యూస్:** వశిష్ట గోదావరి నదికి వరద నీటిమట్టం పెరగడంతో మండలంలోని చించినాడ గోదావరి నది సోమవారం ఉధృతంగా ప్రవహిస్తూ పరవళ్ళ తొక్కింది. దీంతోగోదావరి పరివాహక ప్రాంతాల్లోని పెరుగులంక భూములన్ని పూర్తిగా నీట మునిగాయి. ఇక పెదలంక, కనకాయలంక ప్రజలకుపడవ ప్రయాణం తప్పలేదు. చించినాడ గోదావరి ప్రవాహాన్ని ప్రయాణికులువంతెనపైనుండిపెద్దసంఖ్యలో తిలకించారు.

# నాగిరెడ్డిగూడెం డ్యామ్ నుంచి 6వేల క్యూసెక్కుల నీరు విడుదల

**- లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి**

**- శనివారపుపేట కాజ్‌వే పై నీరు వెళ్లె అవకాశం : జిల్లా కలెక్టర్**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరువచ్చిచేరుతుండటంతో, నాగిరెడ్డి గూడెం డ్యామ్ నుంచి దిగువ ప్రాంతాలకు 6వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,అధికారులు తెలిపారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం,ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్,ఆర్డీఓ అచ్యుత్‌అంబరీష్ ప్రజలకు సూచించారు.ఈ అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు నష్టం జరగకుండా పోలీస్‌శాఖపూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు. నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి ఆపద వచ్చినా లేదా సహాయం కావాలన్నా, వెంటనే డయల్ 112కు కాల్ చేయాలనిఅధికారులు కోరారు.తమిలేరు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు తగిన జాగ్రత్తలను వివరించి, ప్రస్తుతం ఉన్న నివాసాలను వెంటనే ఖాళీ చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలందరూ అధికారులకు సహకరించాలని, ప్రభుత్వం ,అధికారుల సూచనలను పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. అత్యవసర సహాయం

- తరువాయి 2లో..

# గణేష్ ఉత్సవంలో మరణించిన వారి కుటుంబాలకు నాయకుల పరామర్శ



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని తూర్పు తాళ్ళు గ్రామంలోఆదివారం రాత్రి గణేష్ నిమజ్జన శోభాయాత్రలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఈమన సూర్యనారాయణ, కడియం దినేష్, తిరుమల నరసింహమూర్తి,గురుజుమురళి కుటుంబాలను ప్రభుత్వ విప్‌బొమ్మిడి నాయకర్,టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి భౌతిక కాయాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఉదయం నుండే మరణించిన వారి కుటుంబాల దగ్గరకు వెళ్లి జరిగిన దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# అనుమతి లేకుండా నిర్వహించే సరోగసి కేంద్రాలపై చట్టపరమైన చర్యలు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహించే ఏఆర్‌టి,సరోగసి, సంతాన సాఫల్య కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి..జె.అమృతం హెచ్చరించారు. నగరంలోని పలు సంతానసాఫల్య కేంద్రాలను సోమవారం డిఎంహెచ్ ఓ ఆకస్మిక తనిఖీలు చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అనధికారికంగా ఏ ఆర్ టి,సరోగసి, సంతాన సాఫల్య కేంద్రాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. అటువంటి కేంద్రాలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.ఏఆర్‌టి,సరోగసి కేంద్రాలకు



సంబందించి అనుమతి పొందగోరువారు ఎవరైనను ముందుగ పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్‌కు సంబందించిన అనుమతి పత్రము జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖాధికారి వారిచే పొందాలన్నారు.ఇప్పుడు నేషనల్ రిజిస్ట్రేషన్ ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా ఏఆర్‌టి,సరోగసి కేంద్రాలకు అనుమతి పొందాలన్నారు.

అనుమతి పొందని ఏఆర్‌టి,సరోగసి, కేంద్రాలను సేవలను నిలిపివేయడానికి నోటీసు జారీ చేయడంతో పాటు కేంద్రాల యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టటంజరుగుతుందని డిఎంహెచ్ఓ హెచ్చరించారు.

# ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలి

**- రాజ్యాంగ వ్యవస్థలు బలోపేతం కావాలి**

**- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలంతా కృషి చేయాలి**

**- రాజ్యాంగ పరిరక్షణ వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలని, రాజ్యాంగ వ్యవస్థలు బలోపేతం కావాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం సాయంత్రం సుందరయ్య భవన్లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో "భారత రాజ్యాంగం – ఎన్నికల కమిషన్ – ప్రజాస్వామ్యం" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వేదిక కన్వీనర్ అయితాబత్తుల రామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది జవహర్ అలీ మాట్లాడుతూ దేశంలో తాజాగా జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్య సౌధాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల కమిషన్ నియామకం విషయంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు స్థానం లేకుండా చేశారని విమర్శించారు. బీహార్‌లో ఓట్ల తొలగింపు విషయమై ఎన్నికల సంఘం వివరణ సంతృప్తికరంగా లేదన్నారు. మన దేశంలో ప్రభుత్వం పాలకులు విఫలమైనప్పుడు ప్రజలే ముందుకు వచ్చి దేశాన్ని సరైన మార్గంలో నడిపిస్తారని తెలిపారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర్ వర్మ, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ మలసాని శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేష బాబ్జి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రభావతి. పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, ఐ.ఎన్.టి.యు.సి. నాయకుడు తాళ్లూరి రాజు, రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ కాశి రామారావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఎస్. వర్మ, రిటైర్డ్ ఎంపీడీవో రాఘవ, ఐద్వా నగర కార్యదర్శి కె.నాగజ్యోతి, ఆప్ నేత కృష్ణ మోహన్, అడ్వకేట్ రఘు, భయ్యా కుమార్ తదితరులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం 18 ఏళ్ల నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే కాకుండా ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుందన్నారు. కానీ బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓట్ల తొలగింపు ప్రక్రియ ప్రజాస్వామ్యంలో సామాన్యులకు స్థానం లేకుండా చేస్తుందన్నారు. అంతిమంగా ఇది భారత రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందన్నారు. దేశంలో ఆర్థిక సామాజిక అంతరాలు తొలగించడానికి, నియంతృత్వానికి తావు లేకుండా రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అతిపెద్ద రాజ్యాంగం, అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మా దేశంలో తాజా పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ప్రజలంతా ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ సమావే శానికి పలివెల వీరబాబు ఆహ్వానం పలుకగా మలకా వెంకటరమణ వందన సమర్పణ. ఈ సమావేశంలో మేడిశెట్టి వెంకటరమణ, జి.ప్రసాద్, పాకా చంద్రరావు, పిల్లి రామారావు, వాలిశెట్టి శ్రీను, లక్ష్మీపతి, ఎం.కృష్ణారావు, కొండల రావు, పండూరి జయకృష్ణ, దుంపల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**చింతలపూడి, మేజర్ న్యూస్:** చింతలపూడి మండలం పాత చింతలపూడి లో, లింగపాలెం మండలం శింగగూడెం గ్రామల్లో, కూటమి ప్రభుత్వం వినూత్న రీతిలో ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పంపిణీ చేశారు. రేషన్ కార్డు దారులకు చీకటి పడుతున్న కూడా అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ స్మార్ట్ కార్డులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మండలాల వారీగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# సిద్ధి వినాయక ఆలయం వద్ద అన్న సమారాదన



**ఏలూరు,మేజర్ న్యూస్ :** 37,వ శ్రీ సిద్ధి వినాయక అన్న సమారాదన మహోత్సవ కార్యక్రమం ఏలూరు వన్ టౌన్ ఏరియా బెనర్జీపేటలో వేచి ఉన్న శ్రీ సిద్ధి వినాయక ఆలయ వద్ద అన్న సమారాదతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ,ఏలూరు మార్కెట్ చైర్మన్ మామీళ్ల పల్లి పార్థసారథి, లెమన్ మర్చంట్ ఛాంబర్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి చక్రపాణి,న్యూ పచారీ వర్తక సంఘం నాయకులు అద్దేపల్లి అప్పారావు, బోరంశెట్టి బ్రహ్మయ్య, అంబటి గురుమూర్తి హాజరై మాట్లాడుతూ గత 37 సంవత్సరాల నుండి హమాలీ కార్మికులు సాంప్రదాయంగా జరుపుకుంటున్న శ్రీ సిద్ధి వినాయక మహోత్సవ అన్న సమారాధన కార్యక్రమం గొప్ప విశేషమని కులాలకు,మతాలకు, ఆచరణలకు ప్రేరేపణ లేకుండా కార్మిక వర్గం కష్టజీవర్గం ఐక్యంగా సమిష్ఠ ఆలోచనలతో వర్తక వాణిజ్య వ్యాపారస్తులను, కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి గొప్ప తెలుగు సంప్రదాయ పండగగా జరుపుకుంటున్నటువంటి శ్రీ సిద్ధి వినాయక మహోత్సవ కార్యక్రమం మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ హమాలి వర్కర్స్ యూనియన్ సెక్రటరీ యర్రా శ్రీనివాసరావు,పల్లి గంగరాజు, మంగరాజు రాము, ధనాన్ విజయ్,మీసాల వెంకటరమణ, దుర్గారావు, గుంజా వెంకటేశ్వరరావు, కోరాడ అప్పారావు, భాస్కర్ రావు,తాతారావు, చల్లా శ్రీను,ప్రసాదు,గంటా శ్రీను, నకిరెడ్డి లక్ష్మణ్, జి రమణ, మజ్జి శ్రీను, నానాజీ, చల్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పింఛన్లు పంపిణీ

మొదటిపేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చారన్నారు.ఎమ్మెల్యే బడేటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలిరోజు నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ విషయంలో వెనుక అడుగు వెయ్యకుండా సంక్షేమ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు.నగరంలో 79 సచివాలయ పరిధిలో 498 మంది సిబ్బంది 28,121 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. వీరి వెంట నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కప్ప ఉమామహేశ్వరరావు,ఈడా చైర్మన్ పెద్ది పోయిన శివప్రసాద్, నగరపాలక సంస్థ కో ఆప్షన్ మెంబర్ యస్.యం. ఆర్.పెదబాబు, కార్పొరేటరు జి.ఆదిలక్ష్మి ప్రసాద్,డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, మున్సిపల్ కమిషనర్ ఏ.భానుప్రతాప్, తహశీల్దారు గాయిత్రీ,ఆర్.యన్.ఆర్. నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# నాగిరెడ్డిగూడెం డ్యామ్ నుంచి 6వేల క్యూసెక్కుల నీరు విడుదల

మొదటిపేజి తరువాయి

కోసం డయల్ 112కు కాల్ చేయండి.ఏలూరు జిల్లా పోలీస్ శాఖ ప్రజల రక్షణకు పూర్తిగా సిద్ధంగాఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీస్ రెవెన్యూ అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. **- ఏలూరు నగర ప్రజలకు గమనిక -** ఏలూరు నగరములో గల తమ్మిలేరు కాలవకు నాగిరెడ్డి గూడెం రిజర్వార్ నుండి 6వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేసియున్నారు. కనుక ఏలూరు నగరములో గల శనివారపుపేట కాజ్‌వే పై నుండి నీరు వెళ్ళుటకు అవకాశము గలదని తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయి నగర్, తంగెళ్ళమూడిలో గల అన్న కాంటీన్ సెంటర్, కొమడవోలు ఇందిరమ్మ కాలనీలో గల అప్రమతముగా ఉండలని తెలియజేశారు. ఎక్కువగా నీటి ప్రవాహం పెరిగినచో తంగెళ్ళమూడిలో గల అన్న కాంటీన్ సెంటర్ నందు ఉన్న 17 కుటుంబాలను పక్కన ఉన్నమసీదులోకి (పునరావాస కేంద్రం) మార్చబడునని తెలిపారు.

# 95 శాతం పిజిఆర్‌యస్ అర్జీలు నిర్ణీత గడువులోనే పరిష్కారం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పిజిఆర్ యస్ ద్వారా ప్రజలు నుండి అందిన అర్జీలలో 95 శాతంపైగా అర్జీలను నిర్ణీత గడువులోపుగానే పరిష్కరించ బడ్డాయని జిల్లా రెవెన్యూ అధికారులు వి.విశ్వేశ్వర రావు తెలిపారు జిల్లాలో ఇప్పటి వరకు 40,420 అర్జీలు గత సంవత్సరం కాలం నుండి నమోదు కాక అందులో ఇప్పటివరకు 36,648 అర్జీలకు పైగా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు.

వాటిలో ప్రభుత్వ నిబంధనల మేరకు అన్నియు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. పరిష్కారం చేయుటకు వీలుపడనవి అనగా కుటుంబ తగాదాలు, కోర్టు కేసులు, సివిల్ తగాదాలు,ఆర్థిక లావాదేవీలతో కూడుకున్న అర్జీలు ఉన్నాయని,ఇటువంటివి తప్ప మిగిలిన ఫిర్యాదులు అన్నియు సంతృప్తికరంగా పరిష్కరించ పడుతున్నాయని తెలిపారు. పిజిఆర్ యస్‌లో నమోదు అయిన అర్జీలు సమర్థవంతంగా పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో అడిట్ టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సదరు టీమ్ యందు ముగించబడిన అన్ని అర్జీలపై ఆడిట్ జరిపి ఫిర్యాదు దారులకు వారి పెట్టిన అర్జీలుపై సరైన చర్యలు తీసుకునేలా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు.ఏ అధికారి అయినను సరియైన చర్యలు తీసుకోలేదని తెలిసినట్లయితే వారికి జిల్లా కలెక్టరు వారి కార్యాలయం నుండి శాఖా పరమైన చర్యలు,మెమోలు జారీ చేయడం జరుగుతుందన్నారు.

పెండింగ్లో ఉన్న అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో వారానికి ఒకసారి ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. పిజిఆర్‌యస్ ద్వారా అందిన అర్జీలను పారదర్శంగా, వేగంగా, బాధ్యతాయుతంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

# హై టెన్షన్ విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉంది





**- శిథిలమైన స్తంభాలు తీగలు తొలగించండి**

**- ఎవరైనా మరణిస్తే ఇన్సూరెన్స్ చెల్లిస్తారా**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పి.అంకంపాలెం గ్రామం నడిబొడ్డున నివాస గ్రహాల పైనుంచి వెళుతున్న 11 కెవి విద్యుత్ లైన్ ను తక్షణమే తొలగించి గ్రామస్తుల ప్రాణాలు కాపాడాలని ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండలంలోని పి.అంకంపాలెం గ్రామంలో కూకటి వారి వీధిలో 11కె.వి విద్యుత్ వైర్లు నివాస గృహాలపై నుంచి ఉన్నాయని తెలిపారు. ఎప్పుడో 1972లో ఈ విద్యుత్తులైన ఏర్పాటు చేశారని అన్నారు. గత నెలలో ఒక విద్యుత్ వైర్ తెగి ఇంటిపై పడటంతో అప్రమత్తమైన ఇంటివారు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలుపుదలచేశారని కాకుంటే ఇంటి వారి ప్రాణాలకే ప్రమాదం సంభవించేదని పేర్కొన్నారు. అంత జరిగిన తెగిపోయిన వైర్లకు తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నట్లు ఆరోపిస్తున్నారు. హై టెన్షన్ విద్యుత్ తీగల వలన గ్రామస్తులకు ప్రాణహాని ఉందని గతంలో రెండుసార్లు విద్యుత్ అధికారులకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న విద్యుత్ తీగల వలన అటుగా తిరిగే ట్రాక్టర్లకు తగిలే అంత ఎత్తులో ఉండటంతో భయాందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులకు నష్టం జరిగే శిధిలమైన విద్యుత్తు లైన్ ను తొలగించాలని కోరితే సంబంధిత శాఖ అధికారులు 4 లక్షల రూపాయలు చెల్లిస్తే లైన్ వేరేచోటకి మార్పు చేస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులకు కూలి పనులు చేసుకునే వారు లక్షల రూపాయలు ఎలా చెల్లిస్తారని వారు ప్రశ్నించారు.తమ ప్రాణాలు పోయాక ఇన్సూరెన్స్ క్రింద డబ్బులు ఇస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి విద్యుత్తు లైన్ మరొక చోటకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు,జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, నూనె చందర్రావు,కూకటి వెంకట నాగేశ్వరరావు,మామిళ్ళ నాగు,నంగేటి బాలకృష్ణ,నూనె శ్రీనివాస రావు,కూకటి ఏసుబాబు,మామిళ్ళ వెంకటరావు,పాముల శ్రీను,మువ్వా రామకృష్ణ,నంగడ్ల వెంకటేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందుగానే పవన్ పుట్టినరోజు వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపల్లి**





**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర డిప్యూటి సిఎం కొణిదల పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుక ఒకరోజు ముందుగానే నిర్వహించారు. సోమవారం మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో కేకు కటింగ్ చేశారు. ఉదయం, సాయంత్రం కూడా కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. ఉదయం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ పాల్గొన్నారు. సాయంత్రం కార్యక్రమంలో మాజీ మంత్రి,కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొని కేక్ కటింగ్ చేశారు.

పట్టణంలోని సూర్య కళాశాలలో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొని కేకు కటింగ్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులు పవన్ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మునుపన్నడు లేనటువంటి సంస్కరణలు పరిపాలనలో తీసుకువచ్చారని అన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని సుబ్బారాయుడు అన్నారు.ఈ కార్యక్రమాల్లో గుగ్గిలపు మురళి, వన్నెంరెడ్డి శ్రీనివాస్,మల్లిపూడి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్ పర్యటనకు తరలిరండి

**- మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు పిలుపు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్ పర్యటనకు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు పిలుపునిచ్చారు.

ఈనెల మూడవ తేదీ ఏలూరులో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పర్యటించనున్నారు ఆ కార్యక్రమానికి జీలుగుమిల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వీర మహిళలు, హిందూ బంధువులు తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని కోరారు.

## జాతీయ రహదారికి మరమ్మత్తులు చేపట్టండి : సిపిఎం వినతి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** శిథిలవస్థకు చేరి ప్రమాదాలకు నిలయంగా మారిన 216 జాతీయ రహదారిని పునర్నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానిక ఆర్డిఓ దాసిరాజుకి సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ 216 జాతీయ రహదారిపై దిగమర్రు, చిట్టవరం, చిన్న మామిడిపల్లి నరసాపురం ప్రాంతాలలో ఈ మధ్యకాలంలో తరచు ప్రమాదాలు జరిగి ప్రజలప్రాణాలు కోల్పోతున్నార న్నారు. దీనికి ప్రధానకారణం రహదారి శిథిల వ్యవస్థకు చేరుకుని గుంతలు ఏర్పడటం వల్లఈరహదారిలో ప్రయాణించేటప్పుడు అనేకమ ంది ప్రజానీకంఈ గోతులలో పడి చనిపోయిన సందర్భాలు అనేకంగా ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు సరైన ట్రాఫిక్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల కూడా ప్రమాదాలకు కారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జల్లు రామ్మోహన్రావు తదితరులుపాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెద బాబు దంపతులుచే ఆలయ నిర్వహకులు వినాయక స్వామి వారికి గరికపూజ-పుష్పార్చన చేయించి ఆశీర్వచ నాలు ఇచ్చి నూతన వస్త్రాలు అందజేశారు. ఆలయ ఈవో సిహెచ్ చిన్ననాగేశ్వరరావు ,ఆలయ నిర్వహకుల ఆధ్వర్యంలో తొలుత మేయర్ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ వినాయకుని వారి ఆశీస్సులు భక్తులుఅందరిపై ఉండాలన్నారు.గత కొన్ని సంవత్సరా లుగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినాల్లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయానికి విచ్చేసి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిం చడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన తహాశీల్దార్,టిడిపి నేతలు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం హయాంలో అర్హత గల లబ్ధిదారులకు డిజిటల్ ఏటీఎం రేషన్ కార్డు పంపిణీ చేయడం సంతోషించదగ్గ విషయమని అనర్హులను తొలగించే సరైన లబ్ధిదారులకు కార్డులు అందజేయడం హర్షించా తగ్గా విషయం అని కూటమి నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో వీసం సామ్రాజ్యలక్ష్మి 9వ నెంబర్ చౌక్ దుకాణం వద్ద స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు మండల తాసిల్దార్ నాగరాజు పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగినటువంటి అక్రమ రేషన్ కార్డుల ద్వారా వలసదారుల సైతం కార్డులు ఉండడంతో ప్రభుత్వానికి ఎంతో నష్టం వాటిల్లిందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్, రాష్ట్ర ఆర్గనైజేషన్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలా దేవి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, సొసైటీ చైర్మన్ దుగ్గిన శ్రీను, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అసలు మెడికల్ కాలేజీ నిర్మాణం జరుగుతుందా ? లేదా ?

**- మంత్రి నిమ్మల జవాబు చెప్పాలి**

**: ప్రశ్నించిన వైసిపి నేత జోగాడ**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నియోజక వర్గానికి మెడికల్ కాలేజీ దగ్గులూరులో స్థలం సేకరించి 475 కోట్ల నిధులుతో మెడికల్ కాలేజీ నిర్మాణం ప్రారంభం చేసి సుమారు 40 కోట్లు వరకూ వర్క్ చేశారని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరావు అన్నారు.

కాలేజీ నిర్మాణం వర్క్ జరుగుతుండగా ఎన్నికలు రావడం ఆ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చింది.

మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు ఆగిపోయి ఏడాది న్నర కావస్తున్నా ఇంకా మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు పునః ప్రారంబించక పోవడమే కాకుండా,పాలకొల్లు నియోజకవర్గంలో గల తెలుగు దేశం నాయకులు సోషల్ మీడియాలో ఇచ్చిన విడియో కౌంటర్లు ఒక్కోక్కరిది ఒక్కోలా ఉండటంతో పలు సందేహాలును వ్యక్తం అవుతున్నాయి

అందుకే అసలు మెడికల్ కాలేజీ నిర్మాణం జరుగుతుందా. ? లేదా అనే మీ మాంస ప్రజల్లో నెలకొంది,ప్రజలు సందేహాలకు స్దానిక శాసన సభ్యులు మంత్రి నిమ్మల రామానాయుడు క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది అని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ తరపున ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు.

# మరెవ్వరూ తిరిగి రాయలేని చరిత్ర సిఎం చంద్రబాబు సొంతం





**– పెన్షన్‌లు అందజేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**దెందులూరు,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రులు వస్తుంటారు మారిపోతూ ఉంటారు కానీ,సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో మరెవ్వరూ తిరిగి రాయలేని చరిత్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంతం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. పేదల సేవలో భాగంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకోసం అహర్నిశలు తపించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని,తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 37 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నారా చంద్రబాబు నాయుడు అనుభవం, అపార ప్రతిభ ఈ రాష్ట్ర దశ దిశను మార్చడంలో ఎంతో కీలకంగా మారిందనీ అన్నారు. ఆనాడు పేద ప్రజల కోసం రూ.30 రూపాయలతో సామాజిక పింఛన్లు ప్రారంభించిన ఘనత స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావుకే సొంతం అని అన్నారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని 35,802 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.15కోట్ల 20లక్షల రూపాయలను ఫించన్ రూపంలో అందించి అండగా నిలుస్తున్నాం అని అన్నారు.. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా చేసిన హౌసింగ్ మ్యాపింగ్ వల్ల కొంతమందికి సంక్షేమ పథకాలు అందకుండా ఇబ్బంది పడుతున్నారని, వారి సమస్యను కూడా పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టామని తెలిపారు.దెందులూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేలా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

# పెన్షన్ల వ్యయం దేశంలోనే ఒక చరిత్ర





**– టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు**
**– అపోహలు నమ్మొద్దు : జెడ్పిటిసి సభ్యులు పొల్నాటి బాబ్జి**

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** ప్రతి నెల పేదల సంక్షేమంపై ప్రభుత్వం అందజేస్తున్న పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో సచివాలయ సిబ్బందితో కలిసి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు, జంగారెడ్డిగూడెం మండల జెడ్పిటిసి సభ్యుడు పొల్నాటి బాబ్జి కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. లబ్ధిదారుల గృహాలకే వెళ్లి పెన్షన్లు అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ దేశంలోని మరే ఇతర రాష్ట్రాల్లోనూ పెన్షన్ల కోసం ఇంత పెద్దఎత్తున ఖర్చు చేయట్లేదు అని తెలిపారు. ప్రతిపక్ష వైసిపి నేతలు ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పొగొట్టడం కోసం లేనిపోని విమర్శలు చేస్తూ అలజడి సృష్టించాలి అని కుయుక్తులు పన్నుతున్నారు అని అలాంటి వాటిని ఎవరు నమ్మవద్దని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా,ఐటి మంత్రి లోకేష్ ఇంత కృషి చేస్తుంటే ప్రధాని మోడీ ఎంతో సహకరిస్తుంటే జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కొంతమంది చేసే విమర్శలను ప్రజలే తిప్పికొట్టాలని కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని శేషు, బాబ్జి కోరారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఎంపిటిసి తాతారావు, నేతలు ఎలికే వర ప్రసాద్, రాగాని శ్రీను, తడికల దావీదు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, ఎలికే తాతారావు, పొల్నాటి సత్యనారాయణ, పొల్నాటి ఉదయ్ కుమార్,పొల్నాటి రాజా,తన్నీరు రామకృష్ణ,తడిగడప రామకృష్ణ, కేదాసు శ్రీనివాస్, పొల్నాటి పెంటరావు, మల్లాబతుల చెల్లారావు, యడ్లపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు ఇవ్వవచ్చు

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్ న్యూస్:** జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా పి జీఆర్ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం జాతీయ నేత్రదాన పక్షోత్సవాలపై అవగాహన కరపత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నేత్రదానపక్షోత్సవాలు నిర్వహించు కోవడం జరుగుతోందన్నారు. నేత్రదానం ఒకగొప్ప దానమన్నారు. దీని ద్వారా మరణానంతరం మరణించిన వ్యక్తి కళ్ళు ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగు నింపవచ్చుఅన్నారు. వ్యక్తి మరణానంతరం కూడావారి కళ్ళు జీవించే ఉంటాయన్నారు. నేత్రదానంపై గ్రామ, డివిజన్, జిల్లా స్థాయిలలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నేత్రదానం చేసిన వారు మరణానంతరం మరణించిన ఆరు గంటల లోపుగా కార్నియాను సేకరించి అవసరమైన అందులకు అమర్చడం ద్వారా వారికి దృష్టిని తిరిగి ప్రసాదించవచ్చు అన్నారు. నేత్రదానాన్ని



సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరు నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డా.జి.గీతా బాయి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వైదోసిరెడ్డి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. సోమవారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయం వద్ద నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ము అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన వారికి పెన్షన్లు అందేలా కృషి చేయడంతో పేదల ముఖాల్లో చిరునవ్వులు తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. పోలవరం నియోజకవర్గంలో నూతనంగా 750 పెన్షన్లు మంజూరు అయ్యాయని దీంతో మొత్తం 43,999 మంది లబ్ధిదారులు ప్రతినెలా పెన్షన్ పొందుతున్నారు అని తెలిపారు.ప్రజల సంక్షేమమే తాము చేపట్టిన ప్రతి పథకానికి మూలం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నూతనంగా పింఛన్లకు మంజూరైన వ్యక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్ఆర్ఐలో 6 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి పోతవర ప్పాడు గ్రామ పరిధి లోని ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 6, 2025 వరకు జరగనున్న అడ్వాన్స్డ్ విఎల్ఎస్ఐ డిజైన్ ,నెక్స్ట్ జనరేషన్ సెమీకండక్టర్ మాన్యుఫాక్చరింగ్ కోసం ఏఐ ఆధారిత ఆటోమేషన్ స్పాన్సర్డ్ 6 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించిన్నట్లు చైర్మన్ డా.ఆర్.వెంకట రావు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల నుండి ఫ్యాకల్టీలు పాల్గొట్టారని వి ఎల్ ఎస్ ఐ ,ఏఎల్ రంగాల్లోని తాజా పరిశోధనలు, డిజైన్ టెక్నిక్స్, ఫ్యాబ్రికేషన్ ప్రక్రియలు అను అంశాలపై సెషన్లు నిర్వహించబడతాయని అన్నారు.ఈ కార్యక్రమ ంలో ప్రిన్సిపాల్ డా.సి.నాగ భాస్కర్ అకాడెమిక్ డైరెక్టర్ డా. జి.సాంబశివరావు, డీన్ ఆర్ అండ్ డి డా.కె.వి.సాంబశివరావు, ఈసి ఈ విభాగాధిపతి డా.కె.రామాంజనేయులు, ప్లేస్మెంట్ డైరెక్టర్ డా. న్.వి.సురేంద్ర బాబు , డీన్ ఈసిఈ అండ్ కోఆర్డినేటర్ డా. వి. శ్రీనివాసరావు, ,కో–కో– ఆర్డినేటర్ డా.వై. అర్పిత పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు నల్లూరి కృష్ణమోహన్ అన్నారు. బుట్టాయిగూడెం లోని రామాలయం వీధిలో సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్ మాట్లాడు తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ పథకాలు ఎప్పుడు ఆగలేదని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు.ఎవరి పెన్షన్లు రద్దు చేయలేదని తప్పుడు ప్రచారం నమ్మవద్దని అన్నారు. పెన్షన్ పెంచటం కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యం అని తెలిపారు. 2014 – 2019 మధ్యలో ప్రభుత్వంలో పెన్షన్ 2000 రూపాయిల వరకు పెంచిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి రాగానే మరుసటి నెల నుంచి 4000రూ పెన్షన్ అందించారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటిసారిగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరిమికొండ శివాజీ, గంగా భవాని,తీగల గోపి,పండు,గరికపాటి రవీంద్ర తదితరులు ఉన్నారు.

# పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం




**– బొలిశెట్టి శ్రీనివాస్‌ను అభినందించిన కలెక్టర్ నాగరాణి**

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెంను ఆరోగ్యవంతమైన పట్టణంగా రూపు దిద్దేందుకు శాసనసభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి స్వయంగా చూపించడం జరిగింది. కడగట్ల 32 వ వార్డులో నిర్మాణంలో ఉన్న సెమీ ఆసియన్ స్విమ్మింగ్ పూల్, రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం, హౌసింగ్ బోర్డులోని ఖాళీ స్థలం రైతు బజార్ ఏర్పాటుకు, గొల్లగూడెం చెరువు స్థలం టౌన్ హాల్ నిర్మాణానికి, శశి కాలేజీ పక్కన స్థలం క్రికెట్ స్టేడియం నిర్మాణానికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఆట స్థలమును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ గతంలో చేపట్టిన ప్రాజెక్టులను తిరిగి ఇప్పుడు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఆకాంక్షకు జిల్లా యంత్రాంగం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. స్విమ్మింగ్‌పూల్ పూర్తయితే పోటీలను కూడా నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. పట్టణంలో స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచడానికి వివిధ దాతల సహకారం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసుకోవడం సంతోషించదగిన విషయం అన్నారు. ఈ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసల్ భానో, తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఈతకోట తాతాజీ డాక్టర్ శ్రీనివాస్,కూటమి నాయకులు జనసేన నాయకులు స్థానిక నాయకులు,తదితరులు ఉన్నారు.

# పెన్షనర్లలో ఆనందోత్సాహాలు

**: ఎస్‌పి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రతి నెల 1వ తారీఖున పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సెప్టెంబర్ నెల 1వ తారీకునకూటమి ప్రభుత్వంలో 16వ సారి 5వ డివిజన్‌లో వినాయక నగర్, శాస్త్రి కాలనీ నందు ఉదయం 7గంటలకు పంపిణీ చేయాలన్న ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశానుసారం 5వ డివిజన్లో సచివాలయం సిబ్బందితో కలసి పెన్షన్ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ దారులు ఎంతో ఆనందంతో 4వేలు వృద్ధాప్య పెన్షన్ గా, 6వేలు అంగవైకల్యం పెన్షన్ గా,15వేలు డయాలసిస్ పెన్షన్ గా తీసుకుంటున్నారని అన్నారు. కుటుంబ సభ్యులు వారిని ఎంతో ప్రేమగా,ఆప్యాయంగా, ఆదరిస్తున్నారంటే దీనంతటికీ కారణం కుటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనీ ప్రజలు వారి అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 5 వ డివిజన్ ఇంచార్జ్ దాసరి కామేశ్వరి ఆంజనేయులు , మన్నెం కృష్ణ, మాఊరి గంగాధర్ రావు ,పరసా రాంబాబు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తొలిసారి సీఎంగా ఏర్పడి 37 ఏళ్లు పూర్తి



తాడేపల్లిగూడెం ,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు భవన మరియు ఇతర నిర్మాణం కార్మికుల చైర్మన్ ,నియోజ కవర్గం ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం తొలిసారి ఇదే రోజున సిఎంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులతో కలిసి మిఠాయిలు పంచారు. ఈ 3 దశాబ్దాల కాలంలో 4 సార్లు సిఎంగా చంద్రబాబు తెచ్చిన 30 అతి కీలకమైన పథకాలు, కార్యక్రమాలు, సంస్కరణలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో టైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, కిలపర్తి వెంకట్రావు,పట్నాల రాంపండు, దాసరి అప్పన్న, ముత్యాల సత్య నారాయణ, సబ్బివేసి కృష్ణమోహన్, బుద్ధన ధనరాజ్, ముప్పిడి రమేష్, దాట్ల జగన్నాథరాజు, ముత్యాల శ్రీనివాస్, పసలపూడి రాంబాబు, వెలుగట్ల రాము, మొండెం లీలా పాల్గొన్నారు.

# చొదిమెళ్ళలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ




**– జేసీ పి.ధాత్రిరెడ్డి,ఎమ్మెల్యే బడేటి ,ఆర్‌టిసి చైర్మన్ అప్పల నాయుడు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సోమవారం స్థానిక 27వ డివిజన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రతీ నెల 1వ తేదీ నుంచి 5 వ తేదీ లోపు రేషన్ పంపిణీ జరుగుతుందని, అప్పుడు తీసుకోకపోతే సచివాలయం సిబ్బంది ఇంటికి వచ్చి రేషన్ పంపించేస్తారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డుకు ఏ సమయంలోనైనా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాల పూర్తయిన రోజున రేషన్ కార్డు పంపిణీ చేయడం సంతోషంగా ఉంది అని ఎమ్మెల్యే చెప్పారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి, ఆర్టీసీ విజయవాడ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,ఏం సి డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, ఎమ్మార్వో గాయత్రి,కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, నగర ప్రముఖులు చోడే వెంకటరత్నం, చైర్మన్ పూజారి నిరంజన్,ఆర్నెపల్లి తిరుపతిరావు, టిడిపి నాయకులు బొద్దాని శ్రీనివాస్,ఎడ్లపల్లి శివ, ప్రభృతులు పాల్గొన్నారు.

## చింతదిబ్బలో వైసీపీ గ్రామ కమిటీ ఎంపిక



**యలమంచిలి,మేజర్ న్యూస్:** మండలంలోని చింతదిబ్బ గ్రామంలో సోమవారం ఆ పార్టీ గ్రామ కమిటీను నిర్వహించారు.ఈ సమావేశానికి యలమంచిలి వైసిపి నేత ఇనికొండ రవికుమార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాల్లో భాగంగా గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు,గ్రామ,మండల స్థాయి కమిటీలను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు కవురు గోపీ,గుర్రాల వెంకటరావు,చెల్లుబో బోయిన శివ,పాలంకిశ్రీను, కొప్పాడి శ్రీనుబాబు,పుల్లారావు పి.చంద్రశేఖర్ బి.బులి బి.వెంకన్న బి.వెంకట కర్ణారెడ్డి, కె.పుల్లారావు బి.రత్న రాజు,టి శ్రీను, సూర్యరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.2 లక్షలు విరాళం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానమునకు కీర్తిశేషులు రేపాక రామలింగయ్య వీరు భార్య అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వారి అభిమాన పుత్రిక రేపాక కృష్ణకుమారి శ్రీ స్వామివారి నిత్యాన్నదానం ట్రస్ట్ కు సోమవారం రూ. 2లక్షలు విరాళముగా అందజేశారు. రెండు లక్షల రూపాయలతో ఇప్పటివరకు శ్రీ స్వామివారి అన్నదానము ట్రస్టుకు 35 లక్షల రూపాయలు సమకూరినవి. ఇంకనూ అన్నదానము ట్రస్టుకు 15 లక్షల రూపాయలు అవసరమై ఉన్నవి. దాతలు ముందుకు వచ్చి అన్నదానం ట్రస్టుకు విరాళములు అందజేసిన యెడల త్వరగా నిత్య అన్నదానం ప్రారంభించుటకు అవకాశము కలదు. త్వరలో నిత్య అన్నదానము నకు విరివిగా విరాళములు ఇచ్చి సహకరించవలసిందిగా దాతలను దేవస్థానం తరపున ఆలయ కార్య నిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు కోరారు.

## సామాజిక పెన్షన్ ఘనత ఓటమి ప్రభుత్వానిదే



**కలిదిండి/కైకలూరు,మేజర్ న్యూస్,** గ్రామంలో వృద్ధాప్య పెన్షన్ల కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఇంత పెద్ద ఎత్తున కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని అధిక సంఖ్య లో అర్హులైన వారికి పెన్షన్ అందేలా కృషి చేస్తున్నామన్నారు. పేదల ముఖంలో చిరునవ్వులు చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 221 కన్వీనర్ పులి వెంకటేశ్వరరావు,షాదీ ఖానా కమిటీ అధ్యక్షులు ఎండి ఫారుక్, నీటి సంఘం డైరెక్టర్ సానా సతీష్, రహంతుల్లా చిత్తూరు భాస్కరరావు, ఒకటో వార్డు ,రెండవ వార్డు బంగ్లా ఏరియా నాలుగో వార్డ్ పెద్ద మసీదు ఏరియా ఏడవ వార్డు పోస్ట్ ఆఫీస్ ఏరియా ఆదర్శనగర్ ఏరియాలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం






**– నిరసన తెలిపిన బిజెపి మహిళా మోర్చా**

**భీమవరం,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీహార్ ఎలక్షన్ క్యాంపెనింగ్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కార్యకర్తలు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై చేసిన అనుచిత వ్యాఖ్యలుకి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రకాశం చౌక్ దగ్గర మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మా వర్మ అల్లూరి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.

ఎస్పీ ఆఫీసు నందు అడిషనల్ అడిషనల్ ఎస్పీని కలిసి వారికి రాహుల్ గాంధీ మే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి,రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ ,రాష్ట్ర కార్యదర్శి ఆదిలక్ష్మి ,రాష్ట్ర అధికార ప్రతినిధి రేణుక ,జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ , జిల్లా ఉపాధ్యక్షులు ఇంగేటి వెంకటేశ్వర్లు ,కూర రామ్మూర్తి ,ఎర్ర పద్మారావు ,కాకినాడ ఇంచార్జ్ రావూరి సుధా ,కోమటి రవి సాయి దుర్గరాజు భీమవరం పట్టణ అధ్యక్షులు భీమవరం పట్టణ అధ్యక్షులు ఆడబాలశివ దాసరి బాబి ఆకుల లీలా కృష్ణ మహిళా మోర్చా జిల్లా పదాధికారులు కే కిరణ్మయి జి సత్యవతి శ్యామల గౌరి ముదునూరి నాగమణి బుంగ బుచ్చమ్మ గంట లక్ష్మి వెంకటలక్ష్మి కుక్కల లక్ష్మి ధనలక్ష్మి భారతి ఇందిర రాధ కావ్య రెడ్డి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొయిద్దీన్ రాజు తదితర జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరంపై దాడి : తొమ్మిది మంది అరెస్టు



**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్ ఆదేశాలపై రూరల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై జ్యోతి బాసు సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు నూజివీడు మండలం దేవరగుంట గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడులు నిర్వహించారు. తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.21,200 రూపాయలను, రెండు కోడి పుంజులను, రెండు కోడి కత్తులను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా రూరల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మారుమూల ప్రాంతాలలో కూడా డ్రోన్ కెమెరా ద్వారా పర్యవేక్షణ చేస్తూ అసాంఘికగా కార్యకలాపాల నిర్మూలన కొరకు పోలీసు వ్యవస్థ తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దానికి ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలను పోలీసులకు గాని లేదా డయల్ 112 కు గానీ సమాచారం అందించిన ఎడల వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

## శనివారపుపేట కాజ్ వే వద్ద ప్రజలు దాటాకుండా చర్యలు



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఏలూరు నగరంలోని వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న తమ్మిలేరు కాజ్ వేల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిశీలిస్తున్న ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంభరీష్, కాజ్ వే లను ప్రజలు దాటాకుండా ఉండేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి,సిబ్బందినీ నియమించారు. అత్యవసర పరిస్థితిలో వినియోగించేందుకు రోప్‌లు, లైఫ్ జాకెట్లు సిద్ధం చేశారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.

# అర్జీలు పరిష్కార తీరు పారదర్శకత,నాణ్యత ఉండాలి

**– జేసి ధాత్రిరెడ్డి : పిజిఆర్‌యస్‌లో వచ్చిన అర్జీలు 253**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డితో పాటు జిల్లారెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, యస్‌డిసి కె.భాస్కర్, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి యం.ముక్కంటి, సర్వే సహాయ సంచాలకులు అన్సారీ, నగరపాలక కార్పొరేషన్ కమీషనరు ఏ.భాను ప్రతాప్ లు అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కారంపై అధికారులుప్రత్యేక పర్యవేక్షణ చేసి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు.

– వచ్చిన అర్జీలలో కొన్ని – చింతలపూడి మండలం యర్రగుంటపల్లికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ నా భూమికి సర్వే చేశారని, సర్వే కాపీ ఇవ్వలేదని ఇప్పించాలని అర్జీని ఇచ్చారు, కలిదిండి మండలం కోడంగి చెందిన నిమ్మకాయల శ్రీనివాసరావు మా గ్రామ నాలువ వార్డు డ్రైను సౌకర్యం కల్పించాలని చాలా ఇబ్బందులు పడుతున్నామని పరిష్కారం చూపాలన్నారు, ఏలూరు మండలం సత్రంపాడుకు చెందిన చిలకమర్రి భార్గవి తల్లి,తండ్రులు లేరని, కష్టకాలంలో బియస్సి పూర్తి చేశానని ప్రస్తుతం బంధువుల ఇంట్లో ఆశ్రమం పొందుతున్నానని నాకు ఉపాధి కల్పించాలని కోరారు, ఉంగుటూరు మండలం చేబ్రోలుకు చెందిన పసుమర్తి కోటయ్య మాజీ సైనిక ఉద్యోగి మా సంపూర్ణ స్వాధీన హక్కు భక్తములలో గల వ్యవసాయ సాగు భూమిని నిషేధిత భూముల జాబితా 22 ఏ నుండి తొలగించుట కు ఉత్తర్వులు ఇప్పించ వలసినదిగా వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,జిల్లా కలెక్టరేటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు అందజేసిన టీడీపి నాయకులు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాలలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశానుసారం సచివాలయం సిబ్బంది, వి ఓఏలు, పార్టీ నాయకులు సోమవారం ఉదయం 6 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మరియు వికలాంగుల పెన్షన్ కార్యక్రమం పాల్గొని పెన్షన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో, మండల కార్యదర్శి షేక్ చాన్ బాషా, మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు బెక్కం వెంకట శ్రీనివాసరావు, తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



పెనుమంట్ర,మేజర్ న్యూస్ : మార్టేరు గ్రామంలో అవ్వ తాతలకు వికలాంగులకు పెన్షన్లకు అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మార్టేరు బూత్ కన్వీనర్ పిసిని అప్పలనాయుడు పంపిణీ చేశారు,తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉపాధ్యాయుడు శాంతి రాజు సేవలు అభినందనీయం



**యలమంచిలి,మేజర్:** ఆదర్శ ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందిన శాంతిరాజు సేవల అభినందనీయమని తాతబ్బాయి ఫౌండేషన్ చైర్మన్,మాజీ సీనియర్ జర్నలిస్ట్ బి.ఇ.తిరుమల రాజు అన్నారు మట్లపాలెం పంచాయతీ పరిధిలోనిగమ ళ్ళ పేటలో సోమవారం శాంతి రాజు ఉద్యోగ విరమణ సభను నిర్వహించారు. సభలో పలువురు ప్రముఖులు ఆయన సేవలను కొనియాడి, ఘనంగా సత్కరించారు. అనంతరం తిరుమల రాజు విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా,గోపి మూర్తి, యుటిఎఫ్ జిల్లా నాయకులు పోలిశెట్టి క్రాంతి కుమార్, వలవల బాలాజీ, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## అప్పనవీడు సంస్కృత ఉపాధ్యాయురాలు స్వాతికి డాక్టరేట్



**పెదపాడు,మేజర్ న్యూస్ :** పెదపాడు మండలం అప్పనవీడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సంస్కృత స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ముత్తింటి స్వాతికి నేషనల్ సాంస్క్రీట్ యూనివర్సిటీ తిరుపతి వారి ఆధ్వర్యంలో పీహెచ్‌డి లభించడం అభినందనీయమని జడ్పీహెచ్‌ఎస్ అప్పనవీడు ప్రధానోపాధ్యాయిని తోట పుష్పావతి అన్నారు ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత గౌరవం లభిస్తుందని అన్నారు. పరిశోధన అంశం చితనామ్ సందేశ లికావ్యానం సాహిత్యక మధ్యయనమ్ నేషనల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ తిరుపతికి చెందిన ప్రొఫెసర్ జే బీ చక్రవర్తి గైడ్‌గా వ్యవహరించారు పాఠశాలలో సోమవారం డాక్టరేట్ పొందిన స్వాతిని ఉపాధ్యాయులు, విద్యార్థులు సమక్షంలో అభినందించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సొమ్ము సద్వినియోగం చేసుకోవాలి





**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి**

**ఆకివీడు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన వారికి అందిస్తున్న పెన్షన్ సొమ్మును వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.

సోమవారం ఆకివీడు మండలం దుంపగడప గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వృద్ధులు, వికలాంగులకు, పింఛను సొమ్మును స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు గౌరవంగా బ్రతకాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సొమ్మును ప్రతినెల ఒకటవ తేదీన అందిస్తుందని అన్నారు. ఎటువంటి దుబరా ఖర్చులు చేయకుండా మంచిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి నెల ఒకటో తేదీ మీ ఇంటి దగ్గరకు వచ్చి ఉద్యోగులు పింఛన్ సొమ్మును అందజేస్తున్నారా, మీకు ఎటువంటి ఇబ్బందులైనా కలుగుతున్నాయ అని లబ్ధిదారులను అడిగారు.ప్రతినెల ఉదయాన్నే మా ఇంటి వద్దకు వచ్చి పింఛను సొమ్మును అందిస్తున్నారని,ఎటువంటి ఇబ్బందులు లేవని జాయింట్ కలెక్టర్ వద్ద సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలోని ఇద్దరు ప్రతి నెల 15 వేల రూపాయలు పెన్షన్ వచ్చేదని, ప్రస్తుతం పెన్షన్ నిలిపి వేసారని జాయింట్ కలెక్టర్ వద్ద విన్నవించుకున్నారు. ఎందు వలన పెన్షన్ ఆగినది పరిశీలించాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్.వెంకటేశ్వరరావు,ఎంపీడీవో మార్కండేశ్వరరావ్, గ్రామ సర్పంచ్ విశ్వేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టుకార్డుల ఉద్యమంలో భాగస్వాములైన పెయింటర్లు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** భవననిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిమ్ లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జరుగుతున్న పోస్టుకార్డు ఉద్యమంలో తాడేపల్లిగూడెం పెయింటర్లు భాగస్వాములయ్యారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జరుగుతున్న ఉద్యమంలో తాము కూడా భాగస్వాములు కావాలని పెయింటర్లు నిర్ణయించుకున్నారు. జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ ఆయా సమావేశాల్లో మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డును పనిచేయించు కోవడానికి పోరాడాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని అన్నారు.ప్రస్తుతం బోర్డులో తగినన్ని నిధులు ఉన్నాయని, ప్రభుత్వ బడ్జెట్ నుండి ఒక్క పైసా ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా కార్మికుల సంక్షేమం చేయవచ్చునని ఆయన వివరించారు.యాగర్ల పల్లి అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద జరిగిన తాడేపల్లిగూడెం పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు నానిపల్లి రాంబాబు,బెవర నారాయణ, బసవ సామేలు, కర్రి గోవిందు, పోతల నాయుడు, దూరపల్లి ఆనంద్, సెంట్రింగ్ మహేష్, పాలిశెట్టి సుబ్బారావు తదితరులు మాట్లాడారు. గాయత్రి దేవి గుడి కళ్యాణ మండపంలో జరిగిన అరుణోదయ పెయింటర్స్ అసోసియేషన్ సమావేశంలో పట్టణ గౌరవాధ్యక్షులు ఆకుల రాంబాబు, అధ్యక్షులు యలమర్తి రాజు, ఉపాధ్యక్షులు షేక్ రెహమాన్, కార్యదర్శి తాళ్ళ రవికుమార్, సంయుక్త కార్యదర్శి ఆరేటి లక్ష్మీనారాయణ, కోశాధికారి కంకిపాటి రమణ, నాయకులు శాన సుబ్బారావు, నాగుల సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, కామరాజు, నాతి శ్రీను, హరికృష్ణ, మస్తాన్, తదితరులు మాట్లాడారు.

# పంటబోదిని ఆక్రమించి చేపల చెరువుకు మరమ్మత్తులు





**– చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**
**– ఆవేదన చెందుతున్న పెదలంక రైతులు**

**కలిదిండి/కైకలూరు,మేజర్ న్యూస్,** అక్రమాల్లో ఆరితేరిన కొందరు. దొరికింది దొరికినంత దోచుకునే పనిలో పడ్డారు. కబ్జాకు కాదేది అనర్హం' అన్న చందంగా పంట బోధిలను సైతం వదలకుండా వాటిని గుల్ల చేస్తున్నారు. రైతులు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పంట బోధిని సైతం ఆక్రమించి చేపల చెరువు మరమ్మత్తులు చేసిన వైనం వైనం కలిదిండి మండలం పెద్దలంక గ్రామంలోని ఓఎన్జిసి పుంత రోడ్డులో సుమారు 50 నుండి 60 వేల ఆయ కట్టు ఉంది. సన్న చిన్న కార రైతులు చేప, రొయ్యల సాగు చేస్తున్నారు. సాగు చేయడానికి వాహనాల రాకపోకలకు ప్రధాన మార్గం ఓఎన్జిసి పుంత రోడ్డు. ఈ క్రమంలో పుంత రోడ్డును ఆనుకుని ఉన్న 16 ఎకరాల చేపల చెరువు మరమ్మత్తులు చేస్తూ పక్కనే ఉన్న పంట బోధిని సందట్లో సడేమియ కింద ఆక్రమించేశారు. దీంతో చినుకు పడితే నీరు వెళ్లే మార్గం లేక రహదారి పైకి రావడంతో పుంత రోడ్డు చిత్తడి చిత్తడిగా మారుతుంది. మేతల రవాణా చేసే వాహనాలు ఆ మార్గంలో వెళ్లకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక రైతులు రాజనాల రంగబాబు, ఉమ్మడి సింగ్ లక్ష్మణ, దుగ్గిరాల రాము, తరగల నాగేశ్వరరావు, ముద్దం రంగారావు,కోక వెంకన్న,దుగ్గిరాల సువర్ణరాజ్,ముద్దం పాండురంగారావు,గంగుల బాలాజీలు గ్రామ రెవెన్యూ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా చర్యలు తీసుకోవాల్సింది పోయి అక్రమార్కుడి వద్ద ముడుపులు దండుకునిచూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని బహిరంగంగానే రైతులు విమర్శిస్తున్నారు. స్పందనలో ఈ ఆక్రమణ పై ఫిర్యాదు చేసి 2 నెలలు గడుస్తున్నా ఎటువంటి చర్యలు లేవన్నారు. వేలాది ఎకరాలకు సిస్తులు రూపంలో పన్నులు చెల్లిస్తున్నామని రైతుకు సమస్య వస్తే అధికారులు పట్టించుకోరా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ పుంత 100 లింకుల రోడ్డు అని కాలక్రమేణ 6 గజాలకు కుదించుకుపోయిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంటబోదిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని రహదారిపైనీరురాకుండాచూడాలని రైతులు కోరుతున్నారు

## పెన్షన్‌లు అందజేసిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



నరసాపురం,మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎనిమిదో వార్డు బూత్ నెంబర్ 18లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌లు రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు సోమవారం పంపిణి చేసారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడు తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు వృద్దులకు, వికలాంగులకు ఎంతో మేలు చేస్తుందని పెన్షన్‌ని సద్విని చేసుకోవాలని తద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు కూటమి ప్రభుత్వానికి ఎప్పుడు మీ అండదండలు ఉండాలని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపే నారా చంద్రబాబు నాయుడు ఈ కూటమి ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బూత్ కన్వీనర్స్, యూనిట్ ఇంచార్జ్ లు,వివిధ పదవుల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## 13న భీమడోలులో జాతీయ లోక్ అదాలత్

**– కమిటీ చైర్పర్సన్,సివిల్ జడ్జి ప్రియదర్శిని**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలు మేరకు భీమడోలు కోర్టు పరిధిలోని దెందులూరు, భీమడోలు, ద్వారకాతిరుమల మండలాలకు సంబంధించిన కేసులు పరిష్కారం నిమిత్తం సెప్టెంబరు 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని మండలి లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్పర్సన్ ,సివిల్ జడ్జి యస్.ప్రియదర్శిని నూతక్కి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా మండలి లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్పర్సన్ యస్.ప్రియదర్శిని మాట్లాడుతూ రాజీ యోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, చిట్ ,ఫైనాన్స్ కు సంబంధించిన కేసులు, టెలిఫోన్ బకాయిలు, పంచాయతీ పరిధిలోని ఇంటి ,నీటి పన్ను వివాదాలు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోబడిన సివిల్ కేసుల లోని కోర్టు ఫీజులను తిరిగి కోర్టు ఫీజు చెల్లించిన వారికి ఇవ్వబడుతుందిని అన్నారు. కనుక కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని డబ్బు సమయాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు. కేసులు పరిష్కారంలో సమస్యలు ఉన్న న్యాయవాది ద్వారా గాని నేరుగా గాని లేదా15100 ను అన్ని పని వేళలలో సంప్రదించవచ్చని తెలియజేశారు.

## యధావిధిగా దివ్యాంగుల పెన్షన్లు : ఆర్డిఓ దాసిరాజు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆగస్టు నెలకు సంబంధించి నిలిపివేయబడిన వికలాంగుల పెన్షన్లు అన్ని కూడా ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సెప్టెంబర్ 1వ తేదీన యధావిధిగా పంపిణీ చేసినట్లు ఆర్డీవో దాసిరాజు తెలిపారు. పట్టణంలోని టేలర్ పేటలో మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తో కలిసి ఉదయం 7 గంటల నుండి పంపిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గత నెలలో కొంతమంది దివ్యాంగులకు పెన్షన్లు నిలుపుదల చేస్తున్నట్లు నోటీసులు వచ్చాయని, అనంతరం యధావిధిగా పెన్షన్లు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అందరికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేనాని పుట్టినరోజు వేడుకకు దూరంగా నాయకర్,చాగంటి




**– తూర్పుతాళ్ల గ్రామంలో జరిగిన విషాద ఘటనతో నిర్ణయం**

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** జనసేనాని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుక నరసాపురం నియోజకవర్గంలో ప్రతి ఏటా అభిమానులు ఘనంగా నిర్వహిస్తారు. ఈసందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి నియోజకవర్గంలో దుర్ఘటన చోటు చేసుకుంది. గణేష్ ఊరేగింపులో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. నియోజకవర్గంలోని తూర్పుతాళ్ల గ్రామంలో ఈవిషాదం చోటు చేసుకుంది. వీరితోపాటు మరికొందరు గాయపడ్డారు. ఈదుర్ఘటనతో నియోజకవర్గంలో విషాద కాయలు అలుముకున్నాయి. ఆదివారం రాత్రి అంతా వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఏర్పాట్లను సమీక్షించారు. సోమవారం జరిగిన అంత్యక్రియలలో కూడా వీరంతా పాల్గొన్నారు. నియోజకవర్గంలో జరిగిన పరిణామం నాయకులను కలచివేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగే పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో పాల్గొనడం లేదని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళి కృష్ణ కూడా ఈ ఏడాదికి ఈ వేడుకలో పాల్గొన్న లేనని ప్రకటన విడుదల చేశారు.

# స్మార్ట్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ




**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి స్మార్ట్ కార్డులు అందించి స్మార్ట్ కార్డుల పంపిణీ చేశామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ వ్యవస్థలను సైతం మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల అమలును పారదర్శకంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టిందని అన్నారు. వాటిలో భాగంగానే రేషన్ కార్డు లబ్ధిదారుల కోసం పాత రేషన్ కార్డుల విధానాన్ని మార్చి వారికి క్యూఆర్ కోడ్ కలిగినటువంటి ప్రత్యేక స్మార్ట్ కార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత బలోపేతంగా, మరింత పటిష్టంగా, మరింత పారదర్శకంగా అమలు చేయడానికి సహకారం జరుగుతుందని తెలిపారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని రేషన్ కార్డు లబ్ధిదారులైన 83,695 మందికి మంజూరైన రేషన్ స్మార్ట్ కార్డులను లబ్ధిదారుల ఇంటి వద్దకే అందించే విధంగా స్థానిక సచివాలయ సిబ్బందికి బాధ్యతలు కేటాయించడం జరిగిందని,వారితోపాటు రేషన్ షాప్ డీలర్లు కూడా ఈ కార్యక్రమంలో భాగమై ప్రతి ఒక్కరు కూడా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఈ స్మార్ట్ కార్డులను అందించే విధంగా వారికి తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందనిఎమ్మెల్యే చింతమనేని తెలిపారు.

# 3న మండల పరిషత్ సర్వ సభ్యసమావేశం

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఈనెల మూడో తేదీన పెనుమంట్ర మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కర్రీ వెంకటనారాయణ రెడ్డి( వాసు రెడ్డి) అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రభాకర్‌రావు తెలిపారు. ఉదయం 10:30 కు పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువులో ఉన్న మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని వివిధ శాఖ అధికారులు, ఎంపీటీసీలు సర్పంచులు సొసైటీ అధ్యక్షులు హాజరుకావాలని కోరారు.

# కొద్ది రోజులు కర్నూలు ఉల్లినే వినియోగించాలి

**– ప్రజలకు జిల్లా కలెక్టర్ నాగరాణి విజ్ఞప్తి**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఉల్లి హోల్ సేల్ వర్తకులతో, మున్సిపల్ కార్యాలయంలో సోమవారం వివిధ విద్య సంస్థల ప్రతినిధులతో కర్నూలు ఉల్లి వినియోగంపై సమీక్షించారు. తొలుత ఉల్లి హోల్ సేల్ వర్తకులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కర్నూలు ప్రాంతంలో అధిక వర్షాలు కారణంగా ఉల్లి పంట దెబ్బతినటం మనందరికీ తెలిసిందే అన్నారు. మన రాష్ట్ర రైతును ఆదుకోవాల్సిన బాధ్యత మీ అందరిపైన ఉందని, ఎన్నో ఏళ్లగా కొనసాగుతున్న ఉల్లి వ్యాపారంలో కర్నూలు ప్రాంత రైతుల నుండి ఎంతో కొంత లాభాలను తీసుకున్నామని, నేడు వారికి మనం అండగా నిలవాల్సిన సమయం వచ్చింది అన్నారు. కిలో ఒక్కింటికి రూ.12 చొప్పున కొనుగోలు చేసి ఆ ప్రాంత రైతులను ఆదుకోవాలని హోల్సేల్ వర్తకులకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దీనికి హోల్సేల్ వర్తకులు అంగీకరించడంతో జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. తాడేపల్లిగూడెం వాసులు ఎన్నో సందర్భాలలో పలు విధాలుగా సహాయాలు చేయడం నేను చూశానని అదే స్ఫూర్తితో కర్నూల్ రైతును కూడా ఆదుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వివిధ కళాశాలలు, పాఠశాలల ప్రతినిధులతో సమావేశమై విజయవాడ వరదలు సమయంలో మీ వంతు సహాయంగా ముందుకు వచ్చి ఆనాడు వరద బాధితులకు ఆపన్న హస్తం అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేడు మన రాష్ట్రంలోని కర్నూలు జిల్లా రైతులకు ఉల్లి పంట అకాల నష్టాలను తెచ్చిందని, మనమంతా కలిసికట్టుగా వారికి చేయూతనందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీ హాస్టల్స్‌లో ప్రతిరోజు వంటలకు వినియోగించే ఉల్లిని కర్నూలు ఉల్లినే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. కొద్దిరోజుల పాటు మహారాష్ట్ర ఉల్లిని పక్కనపెట్టి కర్నూలు ఉల్లిని కొనుగోలు చేసి వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కతీబ్ కౌసర్ భానో, మార్కెటింగ్ శాఖ ఆర్జెడి కే.శ్రీనివాస రావు, మార్కెటింగ్ ఎడి కె.సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏ సుబాబు, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, ఉల్లి హోల్ సేల్ వర్తకులు, నిట్, హార్టికల్చర్ యూనివర్సిటీ, శశి, భారతీయ విద్యా భవన్, వాసవి, తదితర కళాశాలలు, పాఠశాలల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి ఉన్న కేంద్రాల్లోనే ఎఆర్‌టి, సరోగసీ సేవలు

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.గీతబాయి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లాలో సహాయక పునరుత్పత్తి సాంకేతికత (ఎఆర్‌టి),సరోగసీ సేవలు ప్రభుత్వ అనుమతులతో చట్టపరమైన నిబంధనల ప్రకారం మాత్రమే నిర్వహించబడుతు న్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎఆర్‌టి లెవెల్–1 క్లినిక్‌లు 5,లెవెల్–2 క్లినిక్‌లు 4,ఎఆర్‌టి బ్యాంకులు 3,సరోగసీ క్లినిక్‌లు 2 చట్టబద్ధంగా నమోదు అయ్యి పనిచేస్తున్నాయని, వీటిపై క్రమం తప్పకుండా తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. పిల్లలు లేని దంపతులు గుర్తింపు పొందిన కేంద్రాల ద్వారానే సేవలు పొందాలని సూచించారు. 2021లో అమల్లోకి వచ్చిన ఎఆర్‌టి.సరోగసీ చట్టాల ప్రకారం వాణిజ్య సరోగసీ పూర్తిగా నిషేధించ బడిందని, పరోపకార సరోగసీ మాత్రమే అనుమతించబడుతుందని వివరించారు. అనుమతి లేకుండా ఎఆర్‌టి లేదా సరోగసీ సేవలు అందించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల్లో చట్టపరమైన అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, సురక్షితమైన ,పారదర్శకమైన వైద్య సేవల ద్వారా వంధ్యత్వ సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వ లక్ష్యం పనిచేస్తోందని డాక్టర్ గీతాబాయి స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలుగు జాతి చరిత్రను మలుపుతిప్పిన రోజు చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి సరిగ్గా 30 ఏళ్ళు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఆయనకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నో విమర్శలు,సందేహాల మధ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఒకపక్క పార్టీని, మరో పక్క ప్రభుత్వాన్ని చాకచక్యంగా నడుపుతూ, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయకత్వమే దిక్సూచి అనే విధంగా తెలుగువారి మనసుల్లో ముద్ర వేయించుకుని, తెలుగుదేశం పార్టీని మూడు సార్లు ఒంటి చేత్తో గెలిపించటం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుంటూ,దేశం కంటే ముందు ఆలోచించే తన విజన్ తో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ దూసుకెళుతున్న ఆయనకు మనందరం అండగా నిలబడితే చాలునని, ఆయన ఎన్నో అద్భుతాలు చేసి చూపిస్తారనీ, అటువంటి నేత దొరకడం మనందరి అదృష్టం అని ఎంపి అన్నారు.

## అర్హులకు పెన్షన్

## : టిడిపి ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి మేఘలాదేవి



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇస్తున్నామని తెలుగుదేశం ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘాల దేవి అన్నారు. తారకరామా నగర్‌లో లబ్ధిదారులకు ఆమె పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అప్పటి నుండి సంక్షేమం,అభివృద్ధి,కి పెద్ద పేట వేస్తున్నాయని అన్నారు. రథసారథి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజా ధరణ పొందుతున్న నేతగా చూడలేక ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం తగదనీ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.